ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 07 నవంబరు, 2026 | పేజీలు : 08

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను వందశాతం సాధించాలి



ప్రజాపక్షం/ములుగు: జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను వందశాతం సాధించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ఐడిఓసి ప్రాంగణంలో వైద్య సిబ్బందికి సమీక్ష సమావేశం, అధిక ప్రమాద గర్భిణుల నిర్వహణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారానికోసారి, నెలవారీగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహించాలని సూచించారు. గర్భిణుల నమోదు, ఏఎన్‌సి పరీక్షలు, ఐరన్ ఫోలిక్ మాత్రల పంపిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. టీకాలు, హెచ్‌పివి వ్యాక్సినేషన్, టిబి, అసంక్రమిత, కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమాలను పర్యవేక్షించాలని తెలిపారు. మాతృ, నవజాత శిశు మరణాలను తగ్గించేందుకు గర్భిణులకు సరైన వైద్యం, పోషకాహారం, ముందస్తు జాగ్రత్తలు అందించాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సుధీర్ సూచించారు.


అటవీశాఖ అక్రమాలపై విచారణ ఎటువైపు?

కిందిస్థాయి అధికారుల పైనే సస్పెన్షన్ల వేటు...
ఉన్నతాధికారుల పాత్రపై వీడని ప్రశ్నలు..!
చెట్ల నరికివేత నుంచి కలప రవాణా వరకు అక్రమాలు
భీమునిపాద అభివృద్ధి నిధులపైనా ఆరోపణలు..
బాధ్యులందరిపై చర్యలు తీసుకుంటారా?



ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో అటవీశాఖ వ్యవహారాలు రోజురోజుకూ చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఒకవైపు భీమునిపాద జల పాతం అభివృద్ధి పనుల నిధుల వినియోగంపై ఆరోపణలు మరోవైపు బ్రహ్మణపల్లి దామరవంచ ఏజెన్సీ ప్రాంతాల్లో నకిలీ అనుమతులతో మామిడి చెట్ల నరికివేత కలప అక్రమ రవాణా వ్యవహారం అటవీశాఖ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ ఘటనల్లో ఇప్పటివరకు క్షేత్రస్థాయి అధికారులపైనే సస్పెన్షన్ వేటు పడటం ఉన్నతాధికారుల బాధ్యతపై చర్చకు దారితీస్తోంది. అక్రమాలు జరిగిన ప్రతిసారీ కిందిస్థాయి సిబ్బందిపైనే చర్యలు తీసుకుంటారా? వాటిని పర్యవేక్షించాల్సిన పైస్థాయి అధికారుల పాత్రను కూడా విచారణ పరిధిలోకి తీసుకువస్తారా? అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. గూడూరు మండలం బ్రాహ్మణపల్లి దామరవంచ ప్రాంతాల్లో ఆన్‌లైన్ వ్యవస్థను ఆసరాగా చేసుకుని నకిలీ నిరభ్యంతర పత్రాలు అనుమతులతో మామిడి చెట్లను నరికివేసి కలప తరలించినట్లు అటవీశాఖ విచారణలో వెల్లడైంది. ఈ వ్యవహారంలో గూడూరు డిప్యూటి రేంజ్ అధికారి ఎం.ఆర్ పిచ్చేశ్వర రావు మాచర్ల ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి శ్రీనుపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నారు. అయితే అనుమతుల జారీ ప్రక్రియలో అక్రమాలు చోటుచేసుకోవడం కలప రవాణా జరగడం వంటి పరిణామాలు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఎలా గుర్తించబడలేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వ్యాపారులు ముందుగా ఉన్నతాధికారులను సంప్రదించారనే ఆరోపణలు కూడా ఉండటంతో ఆకోణంలో విచారణ అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో భీమునిపాద జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కేటాయించిన నిధుల వినియోగంపైనా అనుమానాలు వ్యక్తమయ్యాయి. పాత కమిటి ఉప్పప్పుడు జరిగిన అక్రమాలే ఇప్పుడు వెలికి తీస్తున్నామని ఇప్పుడున్న చైర్మన్ చెప్పినపటికీ బిల్లులు పాస్ మాత్రం కొత్త కమిటి వచ్చినాకే జరగడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. పనుల కోసం ఎంత నిధులు కేటాయించారు. ఎంత భర్చు చేశారు? బిల్లులు కొలతల పుస్తకాలు తనిఖీ నివేధికలు సక్రమంగా ఉన్నాయా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ వ్యవహారంలోనూ అధికారులపై చర్యలు ఎందు తీసుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు అభివృద్ధి పనుల నిధులపై ఆరోపణలు మరోవైపు అటవీ సంపద అక్రమ తరలింపు ఘటనలు చోటుచేసుకోవడం శాఖలో పర్యవేక్షణ వ్యవస్థ పనితీరును ప్రశ్నార్థకం చేస్తోంది. అటవీ ప్రాంతాల్లో బీట్ సెక్షన్ రేంజ్ స్థాయిలో నిరంతర తనిఖీలు జరుగుతున్నాయా? నకిలీ అనుమతుల వ్యవహారం ముందుగానే ఉన్నతాధికారుల దృష్టికి వచ్చిందా? అక్రమ కలప రవాణాను అడ్డుకోవడంలో ఎవరి పాత్ర ఎంత? అభివృద్ధి నిధుల ఖర్చును పర్యవేక్షించిన అధికారులు ఎవరు? వంటి అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది. కేవలం ఇద్దరు క్షేత్రస్థాయి అధికారుల సస్పెన్షన్‌తోనే ఈ వ్యవహారాలకు ముగింపు పలుకుతారా? లేక బాధ్యత కలిగిన ఉన్నతాధికారుల పాత్రను కూడా పరిశీలించి చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాలి అటవీ సంపదను కాపాడాల్సిన శాఖలోనే ఇలాంటి ఆరోపణలు వరుసగా తెరపైకి రావడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం ఇప్పటి వరకు జరిగిన అన్ని ఘటనలపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారితో పాటు వాటిని గుర్తించడంలో విఫలమైన బాధ్యుల పాత్రను కూడా తేల్చాల్సిన అవసరం ఉంది. తప్పు చేసిన వారు ఏ స్థాయిలో ఉన్నా చర్యలు తీసుకుంటేనే అటవీశాఖపై ప్రజలకు నమ్మకం పెరుగుతుంది. మరి ప్రభుత్వం అక్రమాలపై ఉక్కుపాదం మోపుతుందా? లేక కిందిస్థాయి అధికారుల సస్పెన్షన్లతోనే వ్యవహారం ముగుస్తుందా? అన్నది ఇప్పుడు గూడూరు మండలంలో చర్చనీయాంశంగా మారింది.

తానునాయక్ విగ్రహ ఏర్పాటు
నిబంధనల ప్రకారం పరిశీలించాలి



కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ప్రజాపక్షం/జనగామ: జనగామ బైపాస్ రోడ్డు నందన గార్డెన్ ఎదురుగా బంజారా కమ్యూనిటి ఆధ్వర్యంలో తాను నాయక్ విగ్రహ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాధనపై సుప్రీం కోర్టు ఆదేశాలు, రహదారుల భద్రత, పుట్ పాత్‌లకు అనుగుణంగా పరిశీలన చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కలెక్టరేట్‌లో తానునాయక్ విగ్రహ ఏర్పాటుపై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, పుట్‌పాత్‌లు, ప్రజా ప్రయోజగ ప్రదేశాల అంశంగా అధికారులతో సమీక్షించారు. సుప్రీం కోటర్లు సి నెంబర్ 8519/2026 18 జనవరి 2013లో ఇచ్చిన ఆదేశాల మేరకు పరిశీలించాలన్నారు. జిపిఎస్ కోఆర్టినేట్లు, విత్రహ కొలతలు, నిర్మాణ సామాగ్రి, అంచనా వ్యం, నిధుల సమీకరణ, నిర్మాణ రూప కల్పన చేసిన నిపుణుల వివరాలు తదితర అంశాలను పరిశీలించాలన్నారు. రోడ్డు భవనాల శాఖ, మున్సిపల్, రెవెన్యూ, గిరిజన సంక్షేమ శాఖల ఛికారులు సంబంధిత రికార్డులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఉత్వర్లు, సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అన్ని అంశాలను క్షుణంగా పరిశీలించి నిర్ణయం తీసుకునే వరకు ప్రతిపాదిత స్థలంలో విగ్రహ ఏర్పాటు చేయరాదని, ఎలాంటి నిర్మాణ పనులు ప్రారంభించరాదన్నారు. ఈ సమీక్ష లో మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి, బంజారా కమ్యూనిటి చైర్మన్ డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, ఆర్‌డిఓ గోపిరాం, మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్‌రెడ్డి, డిటిడిఓ హసీనాబేగం, తహశీల్దార్ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో పేరు లేని వారు
ఫారమ్-6 దాఖలు చేయాలి

కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



ప్రజాపక్షం/హనుమకొండ : భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్2026) లో భాగంగా ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో తమ పేరు లేని పాత ఓటర్లు ఎలాంటి అపోహలు లేకుండా ఫారమ్6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో పేరు లేని కొందరు పాత ఓటర్లు ఫారమ్ 6 దాఖలు చేయడానికి వెనుకాడుతున్నట్లు తెలుస్తోందని, ఫారమ్6 లో మొదటిసారిగా ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను అనే డిక్లరేషన్ ఉన్నందున, పాత ఓటర్లు దరఖాస్తు చేస్తే తప్పుడు ప్రమాణపత్రం ఇచ్చారనే నెపంతో ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 లోని సెక్షన్ 31 ప్రకారం చర్యలు తీసుకుంటారేమోనని భావించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో పేరు లేని వారు, తమ పేరును ఓటర్ల జాబితాలో తిరిగి చేర్చుకోవడానికి ఫారమ్6 నిబంధనల ప్రకారమే దరఖాస్తు చేసుకోవాలని,కాబట్టి, గతంలో ఓటరుగా ఉన్నప్పటికీ ప్రస్తుత డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేని పౌరులు పేరు నమోదు కోసమే ఫారమ్6 ఇస్తున్నందున, దానిని తప్పుడు డిక్లరేషన్‌గా భావించరని, ఈ అంశంపై ఢిల్లీ హైకోర్టు (డబ్ల్యు.పి.(సి) నెం. 14955/2026, తేది: 14/10/2026) సైతం పిటిషనర్ల అపోహను తోసిపుచ్చుతూ, పాత ఓటర్లు కూడా చట్టబద్ధంగా ఫారమ్6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేసిందని పేర్కొన్నారు. భారతదేశంలో మరెక్కడా,ఏ ఇతర నియోజక వర్గంలోనూ ఓటు నమోదు అయి ఉండకుండా, కేవలం ప్రస్తుత డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేక ఫారమ్6 దాఖలు చేసే పాత ఓటర్లపై సెక్షన్ 31 ప్రకారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓ) ఎలాంటి చర్యలు తీసుకోరని స్పష్టం చేసారు.హనుమకొండ జిల్లా పరిధిలోని శాసనసభ నియోజకవర్గాల ఓటర్లందరూ తమ ఓటు హక్కు నమోదును పరిశీలించుకోవాలని, డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేని వారు వెంటనే సంబంధిత ఈఆర్ఓ/ఏ ఈఆర్ఓ కార్యాలయాలలో లేదా ఆన్‌లైన్ ద్వారా ఫారమ్6 సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

గట్టు మల్లికార్జునస్వామి ఆలయ హుండీ ఆదాయం 3.35 లక్షలు



ప్రజాపక్షం/వేలేరు: వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులోని కొలువుదీరిన శ్రీగట్టుమల్లి కార్జునస్వామి దేవాలయ హుండీని శుక్రవారం లెక్కించగా రూ.3,35,324 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు.వరంగల్ డివిజనల్ దేవాదాయ ధర్మాదాయాశాఖ పరిశీలకులు ఆర్ నారాయణరావు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చెపట్టారు ఈసంధర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఆగస్టు,8,2026 నుండి నవంబర్ 5,2026వరకు 90రోజులకు గాను టికెట్ల ద్వారా 2,68,098 వివిద అర్జిత సేవల ద్వారా 3,35,324,00 ఆదాయం వచ్చిందని తెలుపుతూ భక్తులు అధికసంఖ్యలో సకుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీగట్టుమల్లి కార్జునస్వామి వారిని దర్శించుకొని మొక్కులు సమర్పించుకోవడం జరిగిందని ఆలయ ఇ ఒ అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. అర్చకులు మహేష్ శర్మ, ఒగ్గు పూజారులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అజయ్ కుటుంబాన్ని నేతల పరామర్శ

ప్రజాపక్షం/రఘునాథపల్లి: రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ (మణికంఠ) ఆర్థిక ఇబ్బందులతో గురువారం ఆత్మహత్య చేసుకొని మరణించగా, సమాచారం అందుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పంచాయతీ రాజ్ శాఖ మాజీ ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, జనగామ జిల్లా పీసీసీ వైస్ ప్రెసిడెంట్ గుడి వంశీధర్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ చెబెల్లి సంపత్, శుక్రవారం మండల కేంద్రం లోని మృతుడు అజయ్ స్వగృహానికి చేరుకొని మృతదేహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో అఖిలపక్ష ముఖ్య నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానికులు, స్నేహితులు, మహిళలు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలలో ప్రథమ స్థానం సాధించడం అభినందనీయం

ప్రజాపక్షం/పాలకుర్తి: మ్యాథ్స్ క్విజ్ పోటీలలో మండలంలోని మల్లంపల్లి ఉన్న పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ పోశాల వెంకన్న, హెచ్ఎం అనిత అన్నారు. జిల్లా కలక్టర్ ఆదేశానుసారం జరిగిన ఫాస్ట్ మ్యాథ్స్ క్విజ్ పోటీలలో మండలంలోని 15 పాఠశాలల విద్యార్థులు పాల్గొనడంతో మల్లంపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు యామిని, మమత, డేవిడ్, అపూర్వ, ప్రణయ్ కుమార్‌లు ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. గైడ్ టీచర్‌గా వ్యవహరించిన మ్యాథ్స్ టీచర్‌కె ప్రవీణ్ కుమార్‌ను, ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

బిసిలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం



ప్రజాపక్షం/హనుమకొండ : కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 14 లో మార్పు చేయడాన్ని నిరసిస్తూ... ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ గారు, బీసీ ప్రజా సంఘాల ప్రతినిధులతో కలిసి శుక్రవారం కేయూ జంక్షన్ ఎస్టీఎస్సీ వద్ద ఉన్న మహాత్మా జ్యోతి బా పూలే విగ్రహం వద్ద పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీసీ నేత విమర్శించారు. బీసీల ఆత్మగౌరవానికి సంబంధించిన భవన నిర్మాణం, సంక్షేమ పథకాల అమలు, కులవృత్తుల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.ప్రతి సంవత్సరం బీసీ సంక్షేమానికి రూ.20 కోట్లు కేటాయించాల్సి ఉండగా, బడ్జెట్‌లో ఎంత కేటాయించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, 42 శాతం రిజర్వేషన్లు, కాంట్రాక్టుల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమైందని ప్రశ్నించారు.గతంలో బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల కోసం కేటాయించిన భూములకు సంబంధించి పలు జీవోలు జారీ చేసి, చివరకు జీవో నంబర్ 14 తీసుకురావడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. ఈ జీవో కారణంగా బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ జీవోను రద్దు చేసే వరకు బీసీ వర్గాల తరఫున దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. బీసీ, దళిత విద్యార్థులు, కుల సంఘాలు ఐక్యంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మహాత్మా జ్యోతిబా ఫూలే ఆశయాల స్ఫూర్తితో బీసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఉద్యమాన్ని మరింత విస్తరిస్తామని తెలిపారు.

న్యూ విజన్ పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండలోని న్యూ విజన్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు కనువిందు చేయగా, బొమ్మల కొలువు, విద్యార్థులు స్వయంగా తయారుచేసిన వివిధ రకాల క్రాఫ్ట్ పూలు, అలంకరణ వస్తువులతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ హాజరై చిన్నారులకు దీపావళి పర్వదిన ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, కాలుష్యానికి కారణమయ్యే పెద్ద శబ్దాలు చేసే బాణసంచా కాల్చకుండా పర్యావరణహితమైన గ్రీన్ దీపావళిని జరుపుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దీప్తి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను చిన్నారులకు తెలియజేయడంతో పాటు వారిలో సృజనాత్మకతను పెంపొందించాలనే ఉద్దేశంతో పాఠశాలలో ప్రతి పండుగను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అంజుమ్ బేగం, నుస్రత్, ఫర్హాన, దేవి, తేజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ముగించారు.

కొండపర్తి పిహెచ్‌సి ఆకస్మికంగా తనిఖీ



ప్రజాపక్షం/కాజీపేట : హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కొండపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని వివిధ రిజిస్టర్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫార్మసీ స్టోర్‌ను సందర్శించి మందుల నిల్వలు, మందుల పంపిణీ రికార్డులు, వాటి నిర్వహణ తీరును తనిఖీ చేశారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కేంద్రంలో అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా మాతా శిశు ఆరోగ్య సేవలు (ఎంసీహెచ్), సాధారణ టీకాల కార్యక్రమం, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్, జాతీయ అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం (ఎన్‌సీడీ), టీబీ ముక్త్ భారత్, హెచ్‌ఐవీ, ఎయిడ్స్ నివారణ కార్యక్రమాలు, జాతీయ వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు.

ఎల్ నినో ప్రభావంపై అవగాహన



ప్రజాపక్షం/హసన్ పర్తి: హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలం, ఎల్లాపూర్ గ్రామ శివారులోని ఆర్బిట్ ఇటెక్నో పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు ఎల్ నినో ప్రభావం, ఎండల తీవ్రత పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ సి హెచ్. భగవాన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా, పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల మానవులకు, జంతువులకు, పంటలకు కలిగే దుష్ప్రభావాల గురించి, వడ దెబ్బకు గురికాకుండా తీసు కోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. అనంతరం విద్యార్థులు తమ తల్లిదండ్రులకు చైతన్య వంతమైన లేఖలు రాయడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ భగవాన్ రెడ్డి తెలిపారు.ఆ లేఖలలో ముఖ్యంగా నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలని, వర్షపు నీటిని ఒడిసి పట్టాలని, అనవసరంగా లైట్లు, ఫ్యాన్లు, ఏసీలు వాడకుండా కరెంటును ఆదా చేయాలని, ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలోకి వెళ్ళకుండా ఉండాలని, బయటకు వెళ్ళినప్పుడు టోపీ, గొడుగు, మంచి నీరు వెంట ఉంచు కోవాలని, మజ్జిగ, కొబ్బరి నీళ్ళు తాగాలని, తక్కువ నీరు అవసరమయ్యే పంటలను ఎంచుకోవాలని, మల్చింగ్ పద్ధతులు పాటించాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి, మధుకర్, సారంగపాణి, నాగరాజు, రాజేష్, రమణా చారి, విద్యార్థులు పాల్గొన్నారు.

8న ఎంఎస్ఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నికను విజయవంతం చేయండి



ప్రజాపక్షం/కమలాపూర్: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 8న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల కమిటి ఎన్నిక జరగనుందని, ఇట్టి కమిటి నియమకానికి ఎమ్ఎస్ఎఫ్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ హన్మకొండ జిల్లా కో ఇంచార్జీ తనుగుల విజయ్ మాదిగ కోరారు. కమలాపూర్ బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ శనిగరపు రవీందర్, మండల అధ్యక్షులు గోల్కోండ శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన విజయ్ మాట్లాడుతూ.... ప్రతి మాదిగ విద్యార్థులను ఎమ్ఎస్ఎఫ్ ల పనిచేసే విధంగా విద్యార్థులలో చైతన్యం నింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ, జిల్లా నాయకులు నదునూరి ప్రసాద్ మాదిగ, మండల అధ్యక్షులు శనిగరపు చేరాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇసంపల్లి రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు అంకెల రామస్వామి మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల అధికారి ప్రతినిధి పుల్ల రవితేజ, నాయకులు చరణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు న్యాయం చేయాలి

ప్రజాపక్షం/పరకాల : తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి ఇబ్బందుల పాలైన వారందరిని గుర్తించి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరింది. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు పరకాల పట్టణంలోని అమరదామంలో సమావేశమైనట్లు నిర్వాహకులు దామెర మొగిలి తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కుటుంబాలను వదిలి పోరాటం చేసిన సందర్భంలో జైలు దెబ్బలు అనేక అవమానాలకు గురైన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక కమిటీ ఎన్నిక జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక పరకాల మండల కమిటీని ఎన్నుకున్నారు. ఉద్యమకారుల ఐక్యవేదిక కమిటీ మండల అధ్యక్షుడిగా దామెర మొగిలి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచ రమేష్, దేవుని సతీష్, పిల్ల అనిల్, బోల శ్రీను, భోగం వెంకటేశ్వర్లు, (శ్రీరాముల పైడి, (శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ తో పాటు ఉద్యమకారులు పాల్గొన్నారు.

బైరు సోమక్క భౌతిక దేహానికి నివాళులు అర్పించిన అనిల్ కుమార్

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని కోల్కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బైరు అశోక్, బైరు సత్తయ్యల తల్లి సోమక్క గురువారం రాత్రి మృతిచెందగా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనిల్ కుమార్ శుక్రవారం కోల్కొండ గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి సోమక్క పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోల్కొండ గ్రామశాఖ అధ్యక్షుడు బిను శ్రీనివాస్, కొడకండ్ల మార్కెట్ డైరక్టర్ నల్ల సత్యనారాయణ, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు దామెర పెద్దలు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను గుర్తిస్తాం

ప్రజాపక్షం/తరిగొప్పుల: ఎల్‌నినో వాతావరణ ప్రభావం వల్ల పంటలు నష్టపోయిన వాటిని గుర్తించి రైతులకు పంట నష్టం నమోదు కోసమై సోలిపురం గ్రామంలో విస్తృతంగా వ్యవసాయ అధికారులు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం కోసం చర్యలు చేపట్టడం జరిగింది. ఎల్‌నినో వల్ల గ్రామాలలో వర్షాలు కురవక ఎండిన పొలాలను నష్టపరిహారంపై అధికారులకు నివేదిక పంపడం జరుగుతుందని నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటారని అగ్రికల్చర్ ఏఈవో రేష్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ దండెం శ్రీనివాస్, పంచాయితి కార్యదర్శి విమల, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులకు మద్యం విక్రయాలు చేయొద్దు

సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



ప్రజాపక్షం/కొడకండ్ల: మండల కేంద్రంలో బెల్ట్ షాపులకు మద్యం విక్రయాలను వైన్స్‌ల నుండి చేయవద్దు అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయితి సాధారణ సమావేశంలో తీర్మాణం చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న రెండు వైన్స్ షాప్‌ల నిర్వాహకులకు గ్రామ పంచాయితి పాలక వర్గం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. బెల్టుషాపుల వల్ల ప్రజలకు శాంతి భద్రతలకు ఆటంకం ఏర్పడుతుందని దొంగతనాలు పెరుగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆంజనేయులు, ఉప సర్పంచ్ షన్నా, జీపీ పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

సైకిల్ యాత్ర పూర్తి చేసిన బొడ్డు రవీందర్‌కు సన్మానం



ప్రజాపక్షం/మమాదేవపూర్: మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు సుమారు 400 కిలో మీటర్ల దూరం సైకిల్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసి, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసిన బొడ్డు రవీందర్‌ను శుక్రవారం మండలకేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బిఆరెస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతా బాయి శాలువాతో సత్కరించి గనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. 400 కిలమీటర్ల సుదీర్ఘ సైకిల యాత్రను విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని ఆయన కృషి పట్టుదల ప్రశంస నీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆ రెస నాయకుడు సుంకె మధు పాల్గొన్నారు.

కాటారం పారామెడికల్ కాలేజీపై సమగ్ర విచారణ జరిపించాలి



ప్రజాపక్షం/కాటారం: మండలకేంద్రంలోని బాబు పారామెడికల్ కాలేజీ నిర్వహణపై సమగ్ర విచారణ జరిపించాలని ఎఐఎస్ఎ భూపాలపల్లి జిల్లా కార్య దర్శి బండు సుజాత డిమాండ్ చేసారు.శుక్రవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల సంఖ్య, హాజరు, అధ్యాప కుల నియామకాలు,ప్రయోగ శాలలు, ప్రాక్టికల్ శిక్షణతో పాటు అవసరమైన అనుమతులపై అను మానాలు ఉన్నాయని అన్నారు.సంబందిత విద్యా శాఖ, వైద్యారోగ్య శాక అధికారులు వెంటనే క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టి వాస్తవాలను వెల్లడించా లని కోరారు. విద్యార్థుల భవిశ్యత్తుతో చెలగాటమా డకుండా నాణ్యమైన విద్య,శిక్షణ,అందేలా చూడా లని, నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లైతే కళాశాల చాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డామాండ్ చేసారు.

వైద్య ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



ప్రజాపక్షం/భూపాలపల్లి: ఎన్నో సంవత్సరా లుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రజా రోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కోరారు. 25 రోజు లుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఉద్యోగులకు ఆయన సంఘీభావం ప్రకటించి, వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లా డుతూ, ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని, ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించి, క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. 25 రోజులుగా కుటుంబాలను సైతం పక్కనపెట్టి తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న ఉద్యోగుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాల న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్య లను పరిష్కరించి, న్యాయమైన డిమాండ్లను నెరవేర్చా లని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి జిల్లా అధ్య క్షుడు బడితల రమేష్, ప్రధాన కార్యదర్శి మధు, కార్యని ర్వాహక అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు వైద్యుడు రఘురాం, సలహాదారులు శ్రీనివాస్, ప్రభాకర్, జిల్లా సమన్వయకర్త ప్రవీణ్, వైద్యుడు జగదీష్, ప్రచార బాధ్యుడు రాజుతో పాటు వైద్యులు, గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలు, నర్సులు, ఔషధ పంపిణీ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ నినోపై ఆదర్శ విద్యార్థుల జన చైతన్యం



ప్రజాపక్షం/కాటారం: పర్యావరణ పరిర క్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, ఎల్‌నినో ప్రభావాలు,వాతావ రణ మార్పు లు,వాటివల్ల ఎదురయ్యో సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ శుక్రవారం కాటారం మండలకేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకార్డులు చేతబట్టి నీటి పొదుపు,విద్యుత్ ఆదా,చెట్ల పెంపకం,పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు.అంబేద్కర్ కూడలి వద్ద ప్ర త్యేక ప్రదర్శనలు నిర్వహించారు.ల్‌నినో కారణంగా వ ర్షపాతం తగ్గడం ఉస్నోగ్రతలు పెరగడం కరువు పరిస్థి తులు ఏర్పడడం,వ్యవసాయ రంగంపై పడే ప్రబావాల ను వివరించారు.అనంతరం స్థానికులతో నీటిని వృధా చేయకుండా వినియోగించాలని విద్యుత్ పొదుపు చే యాలని ప్రతిజ్ఞ చేయించారు.ఇంటింటికి వెళ్లి వర్షపు నీటి సంరక్షణ,నీటి వినియోగంలో తీసుకోవాల్సిన జా గ్రత్తలు, విద్యుత్ పొదుపు,పర్యావరణ పరిరక్షణ ఆవశ్య కతను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ జనగామ కురణాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులను కేవలం పాఠ్యపుస్తకాలకు పరిమితం చేయకుండా సమా జంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు,పర్యావర ణంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థుల్లో సామాజిక బాధ్యత ను పెంపొందించి వారు నేర్చుకున్న విషయాలను ప్రజలకు చేరవేయడమే లక్ష్యమ న్నారు.ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులువిద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్‌గా లడే రమేశ్ ఎన్నిక



ప్రజాపక్షం/వరంగల్ లీగల్: కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్‌టిఐ విభాగం జిల్లా చైర్మన్‌గా సీనియర్ న్యాయవాది లడే రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 15 ఏళ్లుగా పార్టీ అభివృద్ధికి, న్యాయవా దుల సమస్యల పరిష్కారానికి చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించారు. ఆయన నియామకంపై కాంగ్రెస్ నాయకులు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి న్యాయవా దుల హక్కులు, మానవ హక్కులు, సమాచార హక్కు చట్టం అమలుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. గతంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ ఉమ్మడి వరంగల్ జిల్లాఉపాధ్యక్షులు ఆయన పనిచేశారు. టిపిసిసి రాష్ట్ర కమిటీ పర్యవేక్షణలో, టిపిసిసి లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్‌టిఐ విభాగం రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ ఆధ్వర్యంలో లడే రమేశ్‌ను జిల్లా చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి,పాల్గొన్నారు.

కార్తీకమాసంలో లక్షపత్రి పూజలు రద్దు

ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని కాళే శ్వర ముక్తీశ్వర స్వామి అనుబంధ ఆలయమైన అది ముక్తీశ్వర స్వామి ఆలయం(బాలాలయం)లో కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 10 నుండి డిసెంబర్ 8 వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు ఆలయ చైర్మన్ అవధాని మోహన్ శర్మ,ఆలయ ఈఓ మహేశ్ శుక్రవారం సంయుక్తంగా విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో ప్రతి ఏటా కార్తీ కమాసంలో నిర్వహించే లక్షపత్రి పూజలు ఈ ఏడాది బాలాలయంలో స్థలాభావం వల్ల లక్షపత్రి పూజలను రద్దు చేస్తున్నట్లు వారు తెలిపారు. బాలాలయం లోపల స్థలం పరిమితంగా ఉండటంతో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా లక్షపత్రి పూజల రద్దుకు ఆలయ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

ఈ నెల 24న కార్తీకపౌర్ణమి సందర్భంగా బాలాలా యం లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు,రాత్రి 7 గంటలకు జ్వాలాతోరణం కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు ఆలయ చైర్మన్ మోహన్ శర్మ,ఆలయ ఈఓ మహేశ్ పేర్కొన్నారు.

స్థానికులకు ప్రత్యేక దర్శన సమయం కేటాయింపు

కార్తీకమాసం సందర్భంగా ఆలయంలో స్వామి వారి దర్శనాలకు కాళేశ్వరం గ్రామస్తులకు ప్రత్యేక సమ యాన్ని కేటాయించారు.స్థానికుల సౌకర్యార్థం ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు స్వామి వారిని దర్శించుకునేందుకు ప్రత్యేక సమయం కేటాయించారు.ఈ సమయాన్ని వినియోగించుకుని స్వామి వారిని దర్శించుకుని ఆలయ వర్గాలకు సహక రించాలని ఆలయ చైర్మన్ మోహన్ శర్మ,ఆలయ ఈఓ మహేశ్ స్థానికులను కోరారు.

సబ్‌స్టేషన్ భూమి హక్కు పత్రాలు ఎలక్ట్రిసిటీ డిఇకు అందజేత

మండల పార్టీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/మంగపేట: మంగపేట మండలంలో ని రామచంద్రు నిపేట గ్రా మంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవస రమైన భూమి హ క్కు పత్రాలు, గ్రామసభ తీర్మాన పత్రులను మండల పార్టీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకు లతో కలిసి మండల కార్యాలయంలో తహసీల్దార్ తోట రవీందర్ సమక్షంలో విద్యుత్ శాఖ డిఇ పూర్ణచందర్‌కు అందజేశారు. రామ చంద్రునిపేట గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క 3 కోట్ల 24 లక్షల 72 వేల రూపాయల నిధు లను కేటాయించడం జరిగింది. రాజుపేట కేంద్రంగా రామచం ద్రునిపేట గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాలకు నాణ్యమైన విద్యుత్‌తో పాటు నిరంతరాయంగా విద్యు త్ సరఫరా అందించేందుకు మార్గం సుగమం కానుంది. ముఖ్య ంగా రైతులు,గృహ వినియోగ దారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తగ్గనున్నాయి. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడారు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మండలంలోని అభి వృద్ధి పనులు వేగవంతంగా ముం దుకు సాగుతున్నాయని,రామ చంద్రునిపేట సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య రామచంద్రునిపేట మాజీ ఉప సర్పంచ్ వెం గల బుచ్చిరెడ్డి విద్యుత్ శాఖ సిబ్బంది,నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా గుంజ స్వామి

ప్రజాపక్షం/భూపాలపల్లి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్‌గా గుంజ స్వామి నియమితుల య్యారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ నందగిరి రజినీకాంత్, రాష్ట్ర కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పున్నం రవి, జిల్లా అధ్యక్షుడు గట్టయ్య, భూపాలపల్లి నియోజకవర్గ నాయకుడు పైడిపల్లి రమేష్‌లకు ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అనేక కేసులు ఎదుర్కొంటున్న ఉద్యమకారులకు న్యాయం జరిగేంత వరకు వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతానని గుంజ స్వామి పేర్కొన్నారు.

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు: కౌన్సిలర్ జ్యోతి

ప్రజాపక్షం/జనగామ టౌన్: పట్టణంలోని 3వ వార్డులో పారి శుద్ధ్య నిర్వహణపై కౌన్సిలర్ బూడిద జ్యోతి సమీక్ష సమావేశం నిర్వహించారు. వార్డుకు కెటాయించిన తొమ్మిది మంది పారి శుద్ధ్య కార్మికులతో వార్డుకు చెందిన మాదారపు లక్ష్మ ణ్ అధ్యక్ష తన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లా డుతూ వార్డులో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షిం చేది లేదని స్పష్టం చేశారు. మూడో వార్డును పారిశుద్ధ్య నిర్వహ ణలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు. కార్మికులు సమయ పాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పారి శుద్ధ్య సేవలు అందించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బూడిద గోపి, వార్డు అధ్యక్షులు గుంటుక దామోదర్ రెడ్డి, సీపీఎం శాఖ కార్య దర్శి గుండు శశిరేఖ, రిటైర్డ్ ఉపాధ్యాయులు మాసంపెల్లి నర సయ్య, కార్మికులు యాకూబ్, ఎలకంటి యాకూబ్, కవిత, మల్లయ్య, సుధాకర్, ఆంజనేయులు, సురేందర్, చింటు, తదిత రులు పాల్గొన్నారు.



రోడ్లపై పంటలు ఆరబెడితే చర్యలు తప్పవు

రైతులకు నెక్కొండ ఎస్ఐ హెచ్చరిక




ప్రజాపక్షం/నెక్కొండ: రోడ్లపై వరి ధాన్యం, పత్తి, మొక్కజొన్న తదితర పంటలను ఆరబెట్టి వాహనదారుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని నెక్కొండ ఎస్ఐ జలగం శరవన్ కుమార్ మండల రైతులకు విజ్ఞప్తి చేశారు. పంట కోతల అనంతరం రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టడం వలన పగలు, రాత్రి అనే తేడా లేకుండా వాహన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులు రోడ్లపై ఆరబెట్టే వేదికలుగా కాకుండా ప్రయాణానికి మాత్రమే వినియోగించేలా సహకరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి రవీందర్ రెడ్డి ఆర్థికసాయం



ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వంగ సత్తయ్య తల్లి వంగ సుగుణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిర్ర వేణు, ఉప సర్పంచ్ లేతాకుల రత్నాకర్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉల్లెంగుల సర్సయ్య, లేతాకుల యాదవరెడ్డి, ఉల్లెంగల యాదగిరి, తుమ్మ భూపాల్‌రెడ్డి, చిర్ర రవి, బండ యాదగిరి, యూత్ అధ్యక్షుడు బోయిని సాంబరాజు, చిర్ర ఎల్లయ్య, బానోతు లక్పతి, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఆకాశంలో రంగుల హరివిల్లు.. పల్లెల్లో ఆనందాల సందడి!



ప్రజాపక్షం/నెక్కొండ: ప్రకృతి ఒక్కోసారి తన అందాలతో మనసులను కట్టిపడేస్తుంది. అలాంటి అద్భుత దృశ్యమే శుక్రవారం సాయంత్రం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో అవిష్కృతమైంది. వాతావరణంలో ఒక్కసారిగా చోటు చేసుకున్న మార్పులతో ఆకాశంలో ఇంద్రధనస్సు విరబూసి రంగుల వర్ణశోభతో కనువిందు చేసింది. ఈ అద్భుత దృశ్యాన్ని చూసేందుకు నెక్కొండతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆసక్తిగా ఆకాశం వైపు చూశారు. చిన్నారుల కేరింతలు..యువత ఉత్సాహం..మహిళలు, వృద్ధుల మురిపెం..ఇలా పల్లెల్లో ఒక్కసారిగా ఆనందం వెల్లి విరిసింది. క్షణాల్లో కనుమరుగయ్యే ప్రకృతి అందాన్ని తమ సెల్‌ఫోన్లలో ఫోటోలుగా బంధించేందుకు పోటీపడ్డారు. ఏడు రంగుల హరివిల్లు ఆకాశానికే అందాన్ని అద్దడమే కాదు..పల్లె ప్రజల ముఖాల్లోనూ చిరునవ్వులు పూయించింది. నిత్య జీవితపు హడావుడిలో మునిగిపోయిన మనుషులకు ఒక్క క్షణం ఆగి ప్రకృతిని ఆస్వాదించేలా చేసిన ఈ దృశ్యం గ్రామస్తులకు మధురానుభూతిగా మిగిలింది. ఆకాశంలో మెరిసిన హరివిల్లు..పల్లె ప్రజల హృదయాల్లో ఆనందపు రంగులు నింపింది.

కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ముస్తాబు



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: నగరంలోని కరీమాబాద్ బొమ్మలగుడి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవాల గోడపత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వగిలిశెట్టి అనిల్ కుమార్ ఉత్సవాల వివరాలను వెల్లడించారు. నవంబర్ 10 నుండి డిసెంబర్ 8 వరకు కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 16న తొలి సోమవారం సందర్భంగా తెల్లవారుజామున 4 నుండి 6 గంటల వరకు మహాన్యాయ ఏకరుద్రాభిషేకం, ఉదయం 6గంటల నుండి 11 గంటల వరకు నిత్యాభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 11.30 గంటలకు అన్నప్రసాద వితరణ, సాయంత్రం స్వామివారికి అభిషేకం, అలంకరణ, ఆకాశదీపం, గోమాత ప్రదర్శన, పల్లకి సేవ ఉంటాయని పేర్కొన్నారు. ఈ నెల 23న రెండవ సోమవారం ప్రత్యేక అభిషేకాలు, అన్న ప్రసాద కార్యక్రమం, 24న కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో దీపోత్సవం, సాయంత్రం 7గంటలకు జ్వాలాతోరణం నిర్వహించనున్నట్లు తెలిపారు. 30న లక్ష బిల్వార్చన, డిసెంబర్ 7న స్వామివారికి అభిషేకం, ఉసిరిచెట్టు పూజ, సామూహిక వనభోజన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీధర్, ప్రధానార్చకుడు కాపర్తి శంకర్ శర్మ, ధర్మకర్త ఆకుల నరేష్, మాజీ చైర్మన్లు కొమ్మిని రాజేందర్, గోనే రాంప్రసాద్, కొండూరు శివప్రసాద్, బైరిశెట్టి మల్లేశం, మేడిది మధుసూదన్, కోదాటి శ్యాంసుందర్, కమటం రాజేష్, నాగపురి అశోకగౌడ్, సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

రూ.2వేల ఆశ చూపి..ఖాతాలు ఖాళీ చేస్తున్నారు!



ప్రజాపక్షం/నెక్కొండ: సోషల్ మీడియాలో కనిపించే చిన్న ఆశే సైబర్ నేరగాళ్లకు పెద్ద అవకాశంగా మారుతోంది. వాట్సాప్‌లో రూ.2వేలు ఉచితంగా ఇస్తామంటూ పచ్చే లింకులు, ఉచిత మొబైల్ రీఛార్జ్‌లు, లక్కీడ్రాల ప్రకటనల వెనుక సైబర్ మోసగాళ్ల ఉచ్చు పొంచి ఉందని సైబర్ క్రైమ్ రిసోర్స్ పర్సన్ ఈదునూరి రమేష్ హెచ్చరించారు. ఇలాంటి లింకులను క్లిక్ చేసి ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటిపి, పిన్ వంటి వ్యక్తిగత సమాచారం నమోదు చేస్తే ఖాతల్లో డబ్బులు క్షణాల్లో మాయమయ్యేయ ప్రమాదం ఉందన్నారు. డిజిటల్ అరెస్టు పేరుతో కుటుంబ సభ్యులు నేరాల్లో చిక్కుకున్నారని భయపెట్ట డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. అపరిచితుల బెదిరింపులకు భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఆన్‌లైన గేమ్స్, నకిలీ యాప్‌ల ద్వారా డబ్బులు కోల్పోయిన వారు అవమానభారంతో సమస్యలను దాచుకోకుండా పోలీసుల సహాయం పొందాలని కోరారు.

విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలి

బైరబోయిన కైలాష్ యాదవ్



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్ జిల్లా సబ్ జూనియర్ స్థాయి జూడో ఛాంపియన్‌షిప్ పోటీలు నగరంలోని ఓ సిటీ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలను తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షుడు భైరబోయిన కైలాష్ యాదవ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి అనిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కైలాష్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ఈ నెల 14, 15 తేదీల్లో ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ జూడో పోటీల్లో వరంగల్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి అనిల్, జూడో సంఘం నాయకులు సీహెచ్ సోమరాజ్, దుపాకి సంతోష్‌కుమార్, నాయకపు నాగరాజు, నిశాంత్, ల్యాదెల్ల సంపత్, కుమారస్వామి, శ్రీనివాస్, లింగమూర్తి, జ్యోత్స్న, నాగరాజు, సంజయ్, సాత్విక్, తదితరులు పాల్గొన్నారు.

హామీలకే పరిమితమైన కల్యాణలక్ష్మి –షాదీ ముబారక్ పథకాలు

ప్రజాపక్షం/ఖానాపురం: షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని బిఆర్ఎస్ నాయకుడు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తొమ్మిదేళ్లలో సుమారు 13లక్షల మంది పేదింటి ఆడపడుచులకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ పథకాల కింద రూ.1,00,116తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు తులం బంగారం పంపిణీ చేయలేదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల మందికి పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ఆర్థిక సాయం అందించాలని, ఎన్నికల హామీ మేరకు తులం బంగారం పంపిణీ చేయాలని కోరారు.

బాలల హక్కులు, రక్షణపై బాధ్యతాయుతంగా ఉండాలి

రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు రాధ



ప్రజాపక్షం/రాయపర్తి: బాలల హక్కులు రక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు బోయినపల్లి రాధ అన్నారు. మండలంలోని కొండూరు గ్రామంలోని పిఎం శ్రీ జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలల బాలికల సాధికారత కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొణతం పద్మలత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు రాధ మాట్లాడుతూ విద్యార్థులు తమ వ్యక్తిగత భద్రత, బాలల హక్కులు రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రక్షణ పొందేందుకు 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. . ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వివిఆర్ ఆచార్య, సత్యనారాయణ, రఘు, అనిత రాణి, అమర స్వర్ణ, స్వామి, నాగరాజు, శివకృష్ణ, రాజు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేపాల్ యాత్ర ముగించుకున్న నర్సంపేట రైతు సంఘం సభ్యులు



ప్రజాపక్షం/నర్సంపేట: వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన సోమనాథ్ రైతు సంఘం సభ్యులు చేపట్టిన తొమ్మిది రోజుల నేపాల్ ఆధ్యాత్మిక యాత్ర అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ముగిసింది. యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న రైతు బృందం శుక్రవారం క్షేమంగా నర్సంపేట పట్టణానికి చేరుకోగా, బంధుమిత్రులు సైతం, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. 9 రోజుల ఆధ్యాత్మిక మధురానుభూతిఈ సందర్భంగా సోమనాథ్ రైతు సంఘం సభ్యులు, వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దైవానుగ్రహంతో 9 రోజుల యాత్ర అత్యంత సుఖమయంగా,ప్రశాంత వాతావరణంలో సాగిందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా దివ్యక్షేత్రాల దర్శనాలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. ఈ ఆధ్యాత్మిక యాత్రలో సంఘం కన్వీనర్ తొటి వెంకట నారాయణ, సంఘం వ్యవస్థాపలు చిలువేరు వెంకటేశ్వర్లు, భాష అనువాదకులుగా వరంగంటి రజనికుమార్, అర్గనైజర్లు తొటి శ్రీకాంత్, తోట రమేష్, ఘనపురం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో సైబర్ నేరగాళ్ల నకిలీ ప్రచారం

ప్రజాపక్షం/నర్సంపేట: దీపావళి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఖాతాల్లో రూ. 2వేల నుండి రూ.8వేల వరకు జమ చేస్తోందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో విస్తృతంగా జరుగుతున్న ప్రచారం పూర్తిగా నకిలీవని, ప్రజలందరూ గమనించాలని బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అసత్య వార్తలను నమ్మి సైబర్ నేరగాళ్లు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, మీ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను ఎవరికి షేర్ చేయవద్దన్నారు.

చదువుకున్న చేతులతో చేలో సరికొత్త ప్రయోగం!



ప్రజాపక్షం/నెక్కొండ: ఉద్యోగ ఒక వైపు...వ్యవసాయంపై అభిమానం మరోవైపు..ఈ రెండింటిలో వ్యవసాయానికి ప్రాధాన్యమిస్తూ ఆదరగా నిలుస్తున్నారు దీక్షకుంటకు చెందిన ఓ రైతు. స్వాతంత్ర్య సమరయోధుడు వేములపల్లి నారాయణ పెద్ద కుమారుడైన ఆయన రైల్వే శాఖలో సిగ్నల్ ఇంజనీర్‌గా పనిచేసిన అనుభవాన్ని పక్కన పెట్టకుండా, కొత్త ఆలోచనలతో సాగుబాట పట్టారు. తన సొంత భూమిని కాకుండా పంటలకు అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని రెండు ఎకరాలు కౌలుకు తీసుకున్నారు. ఒక ఎకరంలో మూడు అంచెల సాగు విధానంలో వంకాయ, టమాట, పసుపు తదితర పంటలను సేంద్రియ పద్ధతిలో పండిస్తున్నారు. కేవలం పంట పండించడమే కాకుండా వాటికి విలువ జోడించి మార్కెట్‌లోకి తీసుకెళ్ళాలన్నది ఆయన ఆలోచన. మిర్చి, పసుపు, టమాట, వంకాయలతో పొడుల తయారీ చేపట్టి విదేశాలకు ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నిజంగా ఇలాంటి రైతులే వ్యవసాయ రంగానికి కొత్త దిశ చూపుతారు.

నష్టపోయిన రైతులను గుర్తిస్తాం



ప్రజాపక్షం/తరిగొప్పుల: ఎల్ నినో వాతావరణ ప్రభావం వల్ల పంటలు నష్టపోయిన వాటిని గుర్తించి రైతులకు పంట నష్టం నమోదు కోసమై సోలిపురం గ్రామంలో విస్తృతంగా వ్యవసాయ అధికారులు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం కోసం చర్యలు చేపట్టడం జరిగింది. ఎల్‌నినో వల్ల గ్రామాలలో వర్షాలు కురవక ఎండిన పొలాలను నష్టపరిహారంపై అధికారులకు నివేధిక పంపడం జరుగుతుందని నివేధిక వచ్చిన తర్వాత ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటారని అగ్రికల్చర్ ఏఈవో రేష్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ దండెం శ్రీనివాస్, పంచాయితి కార్యదర్శి విమల, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో అక్రమ గుడుంబా స్థావరాలపై దాడి

20లీటర్ల గుడుంబా స్వాధీనం

ప్రజాపక్షం/వెంకటాపురం (నూగురు) : శుక్రవారం ఉదయం మండలంలోని సుడిబాక అటవీ ప్రాంతం మరియి బెస్తగూడెం గ్రామ శివారులొ అక్రమ గుడుంబా తయారీ స్థావరాలపై ఎస్ఐ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్ బలగాలతో కలిసి దాడులు నిర్వహించి అక్రమంగా తయారు చెస్తున్న 20లీటర్ల గుడుంబాను స్వాదీనం చేసుకోవడంతో పాటు, తయారీకి సిద్ధంగా ఉంచిన 4000 లీటర్ల జాగరీ వాష్‌ని ధ్వంసం చేశారు. అక్రమ గుడుంబా తయారీ స్థావరాలను నిర్వహిస్తున్న నలుగురు నిందితులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ అక్రమంగా గుడుంబా తయారు చేసినా, విక్రయించిన లేదా సరఫరా చేసినా ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ గుడుంబా తయారీ స్థావరాలని నిర్వహిస్తున్న వ్యక్తుల సమాచారం తెలిసిన వారు (8712670098) నంబరుకు సమాచారం అందించాలని, సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయన్నారు. ఈ దాడుల్లో 39వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ ప్రశస్తిఇ, పోలీస్ సిబ్బంది, 39వ బెటాలియ సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గోన్నాయి.



బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన

ప్రజాపక్షం/ములుగు : జాతీయ, రాష్ట్ర స్థాయి సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కాసిందేవిపేట, రాంనగర్, కన్నాయిగూడెం గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోతు స్వామిదాస్ మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం, బాలకార్మిక నిషేధ చట్టం, ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టంపై విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అర్హులైన వారు ఉచిత న్యాయ సేవలను ఎలా పొందవచ్చో వివరించారు. జిల్లా బాల సంరక్షణ అధికారి సంధ్య స్పీకింగ్ డాల్ సహాయంతో గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ బానోతు రాజు, ప్రధానోపాధ్యాయురాలు ఎండి అయిశకుషేర్, ఉపాధ్యాయులు కె సమ్మయ్య, ఏ రాజు, తిరుపతి, ఏ సంధ్యావళి, ఎం రాజు, రాంనగర్ పాఠశాల ఉపాధ్యాయుడు ఎన్ శ్రీనివాస్, కన్నాయిగూడెం ప్రధానోపాధ్యాయుడు బి సోమ నాయక్, ఉపాధ్యాయులు రమేష్, బాపు రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ రాష్ట్ర నాయకులు

ప్రజాపక్షం/గూడూరు : బానోత్ రామన్న నాయక్‌పై జరిగిన దాడి హత్యాయత్నం పాల్పడిన వారిని కఠనంగా శిక్షించాలని ఈ ఘటనను ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు తీవ్రవంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరంగా కఠన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేవారు. ఈ సందర్భంగా బాధితుడు రామన్న నాయక్ ను ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్ రాష్ట్ర అధ్యక్షుడు భీమానాయక్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. లంబాడి సమాజానికి చెందిన వారిపై ఎక్కడ అన్యాయం జరిగినా ఎల్‌హెచ్‌పిఎస్ అండగా నిలిచి న్యాయం జరిగే వరకు పోరాటం కొనిసాగిస్తుందని వారు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బానోత్ చందు నాయక్ రామదాసు రాము నాయక్ శ్రీను శివవర్మ వంశీ మోహన్ పాల్గోన్నారు.

ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం అవసరం

మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్

ప్రజాపక్షం/తాడ్వాయి : పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంత కీలకమని మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కటాపూర్‌లో ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్ అధ్యక్షతన తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతేక సమస్వయ సమావేశం నిర్వహించారు.


ఈ సమవేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంతొవో గడ్డ శ్రీనివాస్ మాట్లాడుతు వార్షిక పరీక్షలకు కేవలం నాలుగు నెలల సమయం మాత్రమే ఉన్నందున విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులకు ఇంటి వద్ద పనుల భారం తగ్గించి, వారు క్రమం నతప్పకుండా చదువుకునేలా అనుకూల వాతావరణాన్ని కల్పించాలన్నిరు. పరీక్షల సన్నద్ధతలో భాగంగా విద్యార్థుల చదువును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు పలు సూచనలు , ప్రణాళికలను అందించారు.

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం : మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కేజీబీవి లలో పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా కార్యాచరణ రుపొందించినట్లు ఎంతొవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్‌పర్సన్ పులి భాగ్యలక్ష్మి,ప్రధానోపాధ్యాయులుబాణాల సుధాకర్, ఉపాధ్యాయులు సక్రూ, సమయ్య, తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ప్రమాదకరంగా ఎండిపోయిన చెట్టు!

వట్టేవాగు సమీపంలో పొంచి ఉన్న ప్రమాదం అధికారుల స్పందన కోసం ఎదురుచూపులు

ప్రజాపక్షం/గూడూరు : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల సమీపంలోని 365 వ జాతీయ రహదారిపై వట్టేవాగు సమీపంలోని సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర ప్రాంతం వద్ద ఎండిపోయిన పెద్ద చెట్టు ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. చెట్టు కొమ్మలు ఇప్పటికే విరిగి రోడ్డుపై పడుతుండటంతో అటుగా ప్రయాణించే వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం వందలాది కార్లు ద్విచక్ర వాహనాలు ఆర్టీసీ బస్సులు ఇతర భారీ వాహనాలు ఈ రహదారి మీదగా రాకపోకలు సాగిస్తుంటాయి ఈక్రమంలో ఎండిపోయిన చెట్టు ఎప్పుడు విరిగి వాహనాలపై పడుతుందోనని ప్రయాణికులు భయాందోళనకు గురువుతున్నారు. ఇప్పటికే చెట్టు కొమ్మలు విరిగి రోడ్డుపై పడుతున్నా సంబంధిత అధికారులు ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ ప్రయాణ సమయంలో అకస్మాత్తుగా చెట్టు లేదా పెద్ద కొమ్మలు కారు బైక్ లేదా బస్సుపై పడితే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే చర్యలు తీసుకోవడం అవసరమని ప్రయాణికులు కోరుతున్నారు.ప్రతిరోజూ వేలాది మంది రాకపోకలు సాగించే జాతీయ రహదారిపై ఇంతటి ప్రమాదకర పరిస్థితి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని కోరుతున్నారు.



మాతా, శిశు ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి డిఎంహెచ్ఒ డాక్టర్ మధుసూదన్

ప్రజాపక్షం/భూపాలపల్లి : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత మెరుగుపరచడంతో పాటు మాతా, శిశు ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ వైద్యులు, వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో సిసెక్షన్ (సిజేరియన్) ప్రసవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జీజీహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ రాజేష్, డిఎంహెచ్ఒ డాక్టర్ మధుసూదన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ, జిల్లాలో సిజేరియన్ ప్రసవాల సంఖ్యను తగ్గించి, సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని తెలిపారు. వైద్య పరంగా అత్యవసర పరిస్థితులు ఉన్నప్పుడు మాత్రమే సిజేరియన్ ఆపరేషన్లు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మొదటి కాన్పులోనే సిజేరియన్ జరిగిన కేసులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి, వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తూ తగిన చికిత్స అందించాలని ఆదేశించారు. నవజాత శిశువులకు హెపటైటిస్‌బి నివారణ టీకాలను నిర్ణీత సమయంలో అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీవో ఎంసీహెచ్ డాక్టర్ శ్రీదేవి, పీవో ఎన్‌సీడీ డాక్టర్ దేవేందర్, పీవో ఎన్‌టీఈపీ డాక్టర్ సందీప్, గైనకాలజిస్ట్ డాక్టర్ కృష్ణవేణి, ప్రొఫసర్లు, వైద్యులు, నర్సింగ్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.





పంట నష్టం చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

పంట నష్టానికి పరిహారం అందజేయాలి జీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్

ప్రజాపక్షం/వాజేడు : ఆదివాసీ మహిళా పంటను ధ్వంసం చేసిన గిరిజనేతరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, బాధితురాలికి నష్టపరిహారం అందజేయాలని జీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆరుగుంటపల్లిలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మారుమూరు గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళ రైతు మడకం సుగుణ ఆరుగుంటపల్లిలో తనకున్న రెండెకరాలలో వరి సాగు చేయగా ఈ నెల రెండో తెదీన వెంకటాపురం గ్రామానికి చెందిన గిరిజనేతరులు ట్రాక్టర్‌తో ధ్వంసం చేసారని ఆరోపించారు. మూడు నెలల పాటు కష్టపడి సాగు చేసిన పంట చేతికి వచ్చే సమాయానికి ధ్వంసం చేయడం దారుణమని, బాధ్యులపై కేసు నమోదు చేసి, బాధిత రైతుకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లెదంటే ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మోహన్‌రావు, అర్జున్, సోయం నాగెందర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాపక్షం/గూడూరు : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పసునూటి మనోజ్ కుమార్ తండ్రి పసునూటి రవి మృతి చెందడంతో బీజేపి రాష్ట్ర నాయకులు రాంబాబు నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించారు.రవి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా కటుంబ సభ్యులను ఓదార్చి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. కష్ట సమయంలో కటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. పార్టీ కార్యకర్తల కటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఈసందర్భంగా నాయకులు తెలిపారు.

ఎల్ నినోపై ఆదర్శ విద్యార్థుల జనచైతన్యం

కాటారంలో భారీ అవగాహన ర్యాలీ

ప్రజాపక్షం/కాటారం : పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, ఎల్‌నినో ప్రభావాలు,వాతావరణ మార్పులు, వాటివల్ల ఎదురయ్యో సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ శుక్రవారం కాటారం మండలకేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకార్డులు చేతబట్టి నీటి పొదుపు, విద్యుత్ ఆదా, చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు.అంబేద్కర్ కూడలి వద్ద ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు.లొనినో కారణంగా వర్షపాతం తగ్గడం ఉన్నోగ్రతలు పెరగడం కరువు పరిస్థితులు ఏర్పడడం,వ్యవసాయ రంగంపై పడే ప్రబావాలను వివరించారు.అనంతరం స్థానికులతో నీటిని వృధా చేయకుండా వినియోగించాలని విద్యుత్ పొదుపు చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులువిద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

హైవే రోడ్డు పనులకు శంకుస్థాపన స్థల పరిశీలన

ప్రజాపక్షం/గూడూరు : గూడూరు నెక్కొండ కేసముద్రంగూడూరు హైవే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో పనుల ప్రారంభానికి సంబంధించిన అధికారులు కనరత్తు ప్రారంభించారు. ఈక్రమంలో సంబంధిత ఏఈ గూడూరుకు రాగా గూడూరు సర్పంచ్ సునీత కొమ్మాలునాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శంకుస్థాపన శిలాఫలకం ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. రోడ్డు పనులు త్వరగా ప్రారంభమయ్యేలా అవసరమైన ఏర్పాట్లుపై చర్చించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి గూడూరు కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి నాయకులు రసమల్ల యాకయ్య ఎండి రసూల్ సూర శ్రీను శ్రీనువాస్ వెంకన్న బుర్ర జోగయ్య గౌడ్ చాంద్ పాష వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రింటింగ్ ప్రెస్‌ను ప్రారంభించిన వంగ రాజేశ్వర్ రెడ్డి



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట పట్టణం లోని పాత బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కామాక్షి యాడ్స్ ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్‌ను శుక్రవారం వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకులు పేర్ల శ్రీకాంత్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా వ్యాపారాన్ని ప్రారంభించిన నిర్వాహకులు భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించి,మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు.

మెదక్ జిల్లా కేంద్రంలో ఇవిఎం గోడౌన్ తనిఖీ



ప్రజాపక్షం/మెదక్ : మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ నెలవారీ తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్ లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీప్యాట్ యంత్రాల భద్రత, నిల్వ ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. గోడౌన్ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం అన్ని జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం అదికారి గఫర్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

జలసిరిపై ఎంపిడివో క్షేత్రస్థాయి పరిశీలన

ప్రజాపక్షం/మద్దూరు/ధూళ్మిట్ట: మద్దూరు మండలం నర్సాయిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్, మద్దూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శనిగరం సత్యనారాయణ, ఆధ్వర్యంలో ఎంపీడీవో శ్రీనివాస్ జలసిరి మరియు మహిళ భవనాలను క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. జలసిరి పథకంలో భాగంగా 40 ఇంకుడు గుంతల నిర్మాణానికి మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా శనిగరం సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్‌లు మాట్లాడుతూ, మహిళ భవనాల మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పి.భాస్కర్, టెక్నికల్ అసిస్టెంట్ సీఎచ్. రమేష్, అభ్దిదారులు, గ్రామస్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐఓ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/గజ్వేల్ : గజ్వేల్ మండలం లోని అహ్మదీపూర్ గ్రామంలో ఐఓ భవన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు అవసరమైన వసతులు కల్పించే లక్ష్యంతో భవనాన్ని నిర్మించనున్నారు. సర్పంచి ప్రభాకర్ పనులకు భూమిపూజ చేసి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు బందు సమితి మాజీ మండల అధ్యక్షులు మద్ది రాజిరెడ్డి, పంచాయతీ ఏఈ రాకేష్, భారాస మండల ప్రధాన కార్యదర్శి పాల రమేష్‌గౌడ్. గ్రామ కమిటీ అధ్యక్షులు నిజమోద్దీన్, సీసీ నిర్మల, వార్డు సభ్యులు రాంచంద్రం, స్రవంతి వెంకట్ గౌడ్, నాయకులు కిష్టారెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బిక్ష్యపతి, మహిపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహించాలి

యువతలోని ప్రతిభను వెలికితీయాలి
మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



ప్రజాపక్షం/మెదక్ : యువతలో దాగిఉన్న సృజనాత్మకత, కళా నైపుణ్యాలు, ప్రతిభను వెలికితీసేందుకు జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. శుక్రవారం స్థానిక మెదక్ స్టేడియంలో అట్టహాసంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను అదపపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనేలా విస్తృత ప్రచారం కల్పించాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతకు సమాన అవకాశాలు కల్పించాలని తెలిపారు. యువజన ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, పాటలు, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖనం కవితా రచన తదితర పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేయడంతో పాటు, తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయాలని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్సాహంగా పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారను.

పర్యావరణాన్ని రక్షిస్తే అది మనల్ని కాపాడుతుంది



ప్రజాపక్షం/కొండపాక : పర్యావరణాన్ని మనం రక్షిస్తేనే అది మనల్ని కాపాడుతుందని, పర్యావరణ పరిరక్షణ సమాజంలోని ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. వినాయక లా కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ న్యాయ సదస్సు శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. సుస్థిర అభివృద్ధి చట్టపరమైన దృక్పథం, కోణాలు అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, సుస్థిర అభివృద్ధి సాధనలో చట్టపరమైన నిబంధనలు, పర్యావరణ పరిరక్షణ కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. రాబోయే 20 ఏళ్లలో ప్రపంచ పర్యావరణం తీవ్ర ముప్పును ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు, న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు కూడా పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ విభాగం డీన్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వినాయక లా కాలేజీ చైర్మన్ డాక్టర్ రాజు, డైరెక్టర్ డాక్టర్ శేషురాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ కోటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ రవీందర్ ప్రసాద్, సహాయ ఆచార్యులు బి.శారద, బి.సువర్ణ, జి.లింగం, సతీష్, పలువురు పరిశోధక విద్యార్థులు, న్యాయ విద్యార్థులు ఎముల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు..



ప్రజాపక్షం/రామాయంపేట: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్ కమిటి, దామరచెరువు, దళిత కాలనీలో ప్రాథమిక సహకార సంఘం అద్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మెన్ బాదె చంద్రం, మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగ రాజుతో కలిసి ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమమే ద్యేయంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విదంగా ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేసి చరిత్రలో నిలిచి పోయిన ప్రభుత్వంగా కాంగ్రేస్ ప్రభుత్వం నిలిచిందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు గుగులోతు రవినాయక్, బైరం స్వప్నకుమార్, పుట్టి సందీప్, గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, దాకి శ్యామల స్వామి, కోఅప్షన్ సభ్యులు దేమె యాదగిరి చింతల రాధ, మండల పార్టీ అధ్యక్షులు బండారి మహేందర్ రెడ్డి, కాంగ్రేస్ పార్టీ నాయకులు పోచమ్మల గణేష్, దాకి స్వామి, చింతల స్వామితో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, తహశీల్దార్ రజనికుమారి, సొసైటీ సీఈవో పుట్టి నర్సింలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక లైబ్రరీ,మెరుగైన వసతులు కల్పిస్తాం...



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలోని ఎస్సి సంక్షేమ వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడేలా హాస్టల్‌లో ప్రత్యేక లైబ్రరీ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మార్తా, వైస్ ప్రిన్సిపాల్ మమత, శ్వేత, రాధిక, రోజా, నాయకులు మంద పాండు, నిజాముద్దీన్, సామెల్, బయ్యారం యాదగిరి, కొమ్ము యాదగిరి, అశోక్, బాబు, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చాకరిమెట్ల దేవస్థానం హుండి లెక్కింపు



ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండల పరిధిలోని చాకరిమెట్ల స్వయంభు శ్రీసహకార ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం 7నెలల హుండిని లెక్కించగా రూ. 8లక్షల15వేల516 రూపాయలు వచ్చినట్టు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పరిశీలకులు, దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ ఆంజనేయశర్మ, కార్యనిర్వహణ అధికారి సార శ్రీనివాస్, సర్పంచ్ సింగాయపల్లి నారాయణరావు, శ్రీలలిత సేవ సంస్థ సేవకులు , భక్తులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన



ప్రజాపక్షం/పాపన్నపేట : ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పాపన్నపేట గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందించడం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తోందని తెలిపారు. శుక్రవారం పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందున్నాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, సులభంగా అందేలాప్రజాప్రతినిధులుగా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్, ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, వార్డు సభ్యులు భూమయ్య, రాజు, పౌలు, నాయకులు ముశెట్టి కిష్టయ్య, సుంకరిశివయ్య, సంగమేశ్వర్, టప్ప రాములు,ప్రసాద్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అడ్వెంచర్ క్యాంపుకు గురుకుల విద్యార్థిని సమీరాకు చోటు

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం పలుగుగడ్డ(మాందాపూర్) నూతన గ్రామపంచాయతీకి చెందిన విద్యార్థిని నర్రా సమీరా(డిగ్రీద్వితీయ సంవత్సరం)జాతీయ స్థాయి అడ్వెంచర్ క్యాంపుకు ఎంపికైంది. సమీరా ప్రస్తుతం వర్గల్ జ్యోతిబాపూలే గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతుంది. చదువులో ఉత్తమ ప్రతిభా చాటుతున్న సమీరా ఈ నెల 10 నుండి 28 వరకు హిమాచల్ ప్రదేశ్‌లోని హాట్ కోటిలో జరగనున్న అడ్వెంచర్ క్యాంపులో ఆమే తెలంగాణ రాష్ట్ర తరపున పాల్గొననున్నారు. ఈ అడ్వెంచర్ క్యాంపులో భాగంగా సమీరా ట్రెక్కింగ్,రాక్ క్లైంబింగ్, జిప్‌లైన్, రివర్‌క్రాసింగ్ వంటి సహస క్రీడాల్లో, అలాగే క్రమశిక్షణ, ధైర్యసహసాలు, విపత్తు నిర్వహణ అంశాల్లో శిక్షణ పొందనుంది.

ఎలినినో ప్రభావంపై అప్రమత్తం... నీటి వృథాపై జరిమానా



ప్రజాపక్షం/నిజాంపేట : నిజాంపేట మండలం నందిగామ గ్రామంలో ఎలినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ ఆకుల స్పప్న రమేష్ ఆధ్యక్షతన నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అవసరానికి మించి నీటిని వృథా చేస్తే రూ. 500 జరిమానా విధించాలని నిర్ణయించారు. అలాగే జాతీయ రహదారి 786 డీజీకి ఇరువైపులా చెత్తాచెదారం వేయడం, మొక్కలను ధ్వంసం చేయడం, ట్రీగార్డులను తొలగించడం వంటి చర్యలకు పాల్పడితే రూ 500 జరిమానా విధించడంతో పాటు పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ అంజిరెడ్డి, కార్యదర్శి యాదలక్ష్మి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్ బహుకరణ



ప్రజాపక్షం/రామాయంపేట: విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో అశోక్ సింఘాల్ సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు 5వ వార్డు కౌన్సిలర్ చౌదరి చరిత కుటుంబ సభ్యులు ఆర్వో వాటర్ ప్లాంట్‌ను బహుకరించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వాటర్‌ప్లాంట్‌ను బహుకరించిన అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో గంటకు వంద లీటర్ల నీటిని శుద్ది చేసే యంత్రాన్ని చౌదరి చరిత కుటుంబసభ్యులు చౌదరి సుప్రబాత్‌రావు, పృథ్వీరావు, వాసవి, మౌనికలు తమ స్వంత ఖర్చులతో ప్రారంబించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో దోమకొండ యాదగిరి, వినయ్‌సాగర్, యుగందర్‌రావు, మహేష్, ఎనిశెట్టి రమణ, దారం శంకర్, మైలవరం రుచితతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్



ప్రజా పక్షం /రేగోడు: మండల కేంద్రం లోని ఎంపీడీవో ఆఫీస్ వెళ్లే దారిలో మిషన్ భరత్ నీరు కొండాపూర్ వెళ్లే దారిలో పైప్ లైన్ లీకేజ్ కావడంతో నీళ్లు వృధాగా పోతు న్నాయి. ఒకపక్క త్రాగడానికి నేను లేక రెండు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నా యని మరో పక్క నీరు పైప్లైన్ పగిలిపోవ డంతో వృధాగా పోతున్నాయని ప్రజలు తెలిపారు ఉన్నతాధికారులు స్పందించి పైప్ లైన్ లీకేజ్ మరమ్మతులు చేయాలని కోరుతున్నారు

సాధువుల వేషంలో దొంగలు.. వృద్ధులే టార్గెట్..!

ప్రజాపక్షం/అల్లాదుర్గం: చేతిలో కమం డలం, ఒంటిపై కాషాయం.. నోటితో ఆశీ ర్వాదం.. కానీ మనసులో మాత్రం పక్కా మోసం..! ఇదే ఇప్పుడు మన గ్రామాల్లోతిరు గుతున్న దొంగ సాధువుల ముఠా తీరు. అల్లాదుర్గం, రేగోడ్, పెద్ద శంకరంపేట్, మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని సీఐ రేణుక రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఇటీవల సిర్గా పూర్ మండలం ఊజలంపాడులో వృద్ధ దంపతుల ఇంటికి వచ్చిన ముఠా, మీ ఇంట్లో దోషం ఉంది, బంగారం, డబ్బును అమ్మవారికి పూజిస్తే మీకు మంచి జరుగు తుందని మాయమాటలు చెప్పారు. పూజ చేస్తున్నట్టు నటించి, క్షణాల్లో తులం బంగారం, రూ.40 వేల నగదుతో ఉడా యించారు.గుర్తు తెలియని వ్యక్తులు సాధు వుల వేషంలో వచ్చి పూజలు, దోష నివారణ పేరుతో బంగారం, డబ్బు అడిగితే ఏ మాత్రం నమ్మవద్దు. వారిని ఇంట్లోకి అస్సలు రానివ్వద్దు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనిఒంటరిగా ఉండే వృద్ధులు, మహిళలే వీరి టార్గెట్. అను మానం వస్తే వెంటనే 100కు డయల్ చేయండి, లేదా సమీప పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయండి అని ఆమె మండల ప్రజలకు తెలిపారు.

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



ప్రజా పక్షం/అల్లాదుర్గం: జాతీయ న్యాయ సేవా దినో త్సవ వారోత్సవాలను పురస్కరించుకొని మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ కోర్టు ఆవరణలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జూని యర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ న్యాయమూర్తి ఎం. సుచరిత మాట్లాడుతూ.. ప్రతి సంవ త్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, ఈ సందర్భంగా న్యాయ సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని, ఆర్థిక స్థోమత లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, వాటిని పరిరక్షించుకోవాలని పేర్కొన్నారు. సమాజంలో ఎదురయ్యే వివిధ సమస్యలపై న్యాయ విజ్ఞాన సదస్సుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. న్యాయ సేవలు ప్రతి ఒక్కరికీ చేరేలా సంబంధిత వ్యవస్థలు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, అంజయ్య లోక్ అదాలత్ బెంచ్ మెంబర్, సంగయ్య లీగ లైట్ కౌన్సిల్, కోర్టు సూపర్డెంట్ పద్మావతి, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది లీగల్ సర్వీసెస్ సిబ్బంది ఎం.ఆంజనే యులు,తదితరులు పాల్గొన్నారు.

19న సిఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ



ప్రజాపక్షం/ సిద్దిపేట : ఈ నెల 19న సిద్దిపేట పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొననున్న బహిరంగ సభ నేపథ్యంలో, సభ నిర్వహణకు అనువైన ప్రదేశాలను సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ పరిశీలించారు.
నాగదేవత గుడి సమీపంలో, పత్తి మార్కెట్ వద్ద, రంగధాం పల్లి చౌరస్తా నుంచి పొన్నాల వెళ్లే మార్గంలోని పలు ప్రదేశా లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సంద ర్భంగా బహిరంగ సభకు అవసరమైన ఏర్పాట్లు, వసతులు, పార్కింగ్ తదితర అంశాలను పరిశీలించి, సభ నిర్వహణకు అనువైన ప్రదేశాల ఎంపికపై జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి గారితో చర్చించి సభా వేదికను ఖరారు చేయనున్నట్లు పూజల హరికృష్ణ తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కాలీము ద్దీన్ అహ్మద్, దాస అంజన్న, మార్క సతీష్, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, జిల్లా మైనారిటీ సెల్ అధ్య క్షులు రషీద్, వాహబ్, ఆత్మ డైరెక్టర్లు చోట అజమాత్, జనా ర్దన్ రెడ్డి, టౌన్ మైనారిటీ అధ్యక్షులు అతీఫ్, బంక చిరం జీవి, సీత బాలు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు

నూతన సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం

- ఎమ్మెల్యే చింతాప్రభాకర్



ప్రజాపక్షం/ సంగారెడ్డి : సదాశివపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సురక్ష మల్టీ స్పెషా లిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి శాసన సభ్యులు చింతాప్రభాకర్ చేతుల మీదుగా ఆసుపత్రిని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతాప్రభాకర్ మాట్లా డుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని నూతనంగా ప్రారంభమైన సురక్ష మల్టీ ఆసుపత్రి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆధునిక వైద్యసదుపాయా లతో ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్య సేవల్లో మంచి గుర్తింపు పొందాలని ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. కీర్తిశేషు పట్లోళ్ల బస్వరాజ్ కుమా రుడు డాక్టర్ పట్లోళ్ల రాజ్ కుమార్ ఎంబిబిఎస్ ,ఎంఎస్. ఈఎన్టీ , డాక్టర్ పట్లోళ్ల శిరీష్, ఎంబిబిఎస్. ఎండి. జన రల్ మెడిసిన్ ఆధ్వర్యంలో ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు, అల్లం లలిత మాజీ ఎంపిటీసీ బండల శివకుమార్, రవికుమార్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, పాండురంగరాజ్, మన్నె విట్టల్ ,సిహెచ్ అనిల్ సారా రవి, దుర్గారెడ్డి, చిలా మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాలో 418 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2026– 27కు సంబంధించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన 418 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని,. ధాన్యం కొనుగోలుకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉన్నాయని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్ వెల్లడించారు. సిద్దిపేట జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 202627 ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు రైస్ మిల్లర్లు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. శుక్ర వారం ఐటిఓసి సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో నిర్వహించిన ఆమే మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశిం చిన మార్గదర్శకాల ప్రకారం ధాన్యం స్వీకరణ, మిల్లింగ్, కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరి ప్రక్రియ సకా లంలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన తాగునీరు, నీడ, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, పాడి క్లీనర్లు, మాయిశ్చర్ మీటర్లు, గన్నీ సంచులు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిం దని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు బాగా ఆరబెట్టి, తాలు, మట్టి, చెత్త మరియు ఇతర వ్యర్థ పదార్థాలు లేకుండా శుభ్రపరచుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అను గుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ధాన్యంలో తేమ శాతం ప్రభుత్వం నిర్దేశించిన పరిమితిలో ఉండేలా చూసుకోవాలని తెలిపారు.
కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యతా ప్రమాణా లను పరిశీలించి, తూకం వేసిన అనంతరం కొను గోలు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలి పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు లేదా కేటాయించిన గోదాములకు రవాణా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువ చ్చిన క్రమం ప్రకారం తమ సీనియారిటీని తప్పని సరిగా నమోదు చేసుకోవాలని కోరారు. సంబం ధిత పిపిసి అధికారులు మరియు కేంద్రాల నిర్వాహ కులు రైతులకు సీరియల్ నంబర్లను కేటాయించి, సీని యారిటీ వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్లలో నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి నట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు, తూకం మరియు రవాణా ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించినట్లు తెలిపారు. కావున, జిల్లాలోని రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 418 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్ విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో శుక్రవారం నూతన ఇందిరమ్మ ఇళ్లకు గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి ఎంఎల్ఏ తన్నీరు హరీశ్‌రావు సహకారంతో మిట్టపల్లి గ్రామానికి 16ఇంది రమ్మ ఇళ్లను సాంక్షన్ ఇచ్చారని,మా గ్రామ లబ్ధిదారుల తరుపున హరీశ్‌రావుకు కృతజ్ఞతలు ఆయన తెలిపారు. ఈ రోజు గ్రామంలో ఆరు ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశామని,త్వరలో మిగతా ఇళ్లకు పనులు ప్రారంభిస్తామన్నారు. గ్రామంలోని ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ వాణి కిషన్,పంచాయతీ సెక్రటరీ కుమార్,వార్డు సభ్యులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరోగ్యలక్ష్మి సమావేశం



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : మద్దూరు మండలం నర్సాయిపల్లి గ్రామంలో అంగన్ వాడీ సెంటర్ 1 లో (పేరెంట్స్ మీటింగ్) ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్, మద్దూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శనిగరం సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనిగరం సత్యనారా యణ, ఎంపీడీవో శ్రీనివాస్‌లు మాట్లాడుతూ, గర్భిణులు, బాలింత లకు అందించే సేవలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం వంటి వాటిపై చర్చించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, గర్భి ణులు, బాలింతలు, గ్రామ పెద్దలు అంగన్‌వాడీ టీచర్, సీఆర్పీ బార్గవి, గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

మల్లేశం కుటుంబానికి కొమ్మూరి పరామర్శ

ప్రజాపక్షం/చేర్యాల: చేర్యాల మండలంలోని దానంపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాదాసు మల్లేశం తండ్రి మాదాసు యాదయ్య మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. గురువారం మృతుడు గృహానికి వెళ్లి యాదయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి తక్షన సయంగా 20వేల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించారు. పార్టీ కోసం దీర్ఘ కాలంగా క్రమశిక్షణతో పనిచేస్తున్న మల్లేశంకు త్వరలోనే తగిన గుర్తింపు కల్పిస్తానని కొమ్మూరి హీమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ,యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజాప్రతి నిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట జిల్లా నారాయణరావు పేట మండలం లక్ష్మీ దేవిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరి పల్లి చంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల భాగస్వామ్యంతో నిర్వహించే ఐకెపి కేంద్రాలు ప్రజలకు, ముఖ్యంగా మహిళా సంఘాల సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొ న్నారు. గ్రామీణ అభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతుల రమేష్, ఉప సర్పంచ్ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి శృతి, మహిళా సంఘాల సభ్యులు,డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు మంద పాండు, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ సామెల్, నాయకులు కొమ్ము యాదగిరి, బింగి యాదగిరి,బయ్యారం, గద్దల బాబు, వంగపల్లి అశోక్, బైరి నవీన్, రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జెడ్‌పిహెచ్‌ఎస్‌లో న్యాయ అవగాహన

ప్రజాపక్షం/ సంగారెడ్డి: నవంబర్ 9వ తేదిన నిర్వహించనున్న జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పుర స్కరించుకొని సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య శుక్రవారం రామచంద్రాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి. సౌజన్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి న్యాయం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దేశవ్యాప్తంగా ఉచిత న్యాయ సేవలను అందిస్తోందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారు ,మహిళలు,పిల్లలు, ఎస్సీ ఎస్టీ వర్గాల వారు దివ్యాంగులు, చట్టప్రకారం అర్హులైన ఇతర వర్గాల ప్రజలు ఉచిత న్యాయ సహాయం పొంద వచ్చని వివరించారు. జాతీయ న్యాయ సేవా దినోత్సం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ప్రజలకు ఉచిత న్యాయ సలహాలు ,న్యాయవాదుల సేవలు, న్యాయ అవగాహనకార్యక్రమాలు ,లోక్ అదాలత్‌ల ద్వారా వివాధాల పరిష్కారం వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు భారతరాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ప్రాథమిక విధులు, సమానత్వ హక్కు, విద్యా హక్కు, బాలల హక్కులు, బాలల రక్షణకు సంబందించిన చట్టాల గురించి వివరించారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు సామాజిక భాద్యత క్రమశిక్షణ ,నైతిక



విలువలను అలవర్చుకోవాలని సూచించారు. బాలలపై జరిగే లైంగిక వేదింపులు ,బాల కార్మికత్వం, బాల్యావివాహాలు , అక్రమ రవాణా బాలలపై శారీరక, మానసిక వేదింపుల వంటి సమస్యల గురించి వివరించి ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు, సంబందిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా బాలల రక్షణ కోసం అమలులో ఉన్న ఫోక్సో చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్ సందేశాలు, లింకులు , ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతయుతంగా వినియోగించాలని వ్యక్తిగత వివరాలు, ఫోటోలు పాస్ వర్డ్‌లు ఓటిపి వంటి సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని వివరించారు. హైకోర్టు న్యాయవాధి మాణిక్ యాదవ్, విద్యార్థులకు భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత చట్టాల అవగాహన ప్రాథమిక హక్కులు ,బాలల హక్కులు చట్టాన్ని గౌరవించాల్సిన అవసరం గురించి వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా అన్యాయాలను అరికట్టవచ్చని తెలిపారు. రామచంద్రాపురం ఎస్ఐ ప్రియదర్శి విద్యార్థుల భద్రత పోలీసుల విధులు, సైబర్ నేరాల నివారణ రోడ్డు భద్రత ,బాలల రక్షణకు సంబందించిన అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఏలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులకు సంప్రదించాలని , అత్యవసర పరిస్థితుల్లో 112 హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవచ్చని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు ఎదురయ్యే సందేహాలను అడిగి తెలుసుకోగా అధికారులు ,న్యాయవాధి వాటికి తగిన వివరణలు అందించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని తమ హక్కులను కాపాడుకుంటూ సమాజంలో భాద్యతయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు, పిపి రాథోడ్ ,రామచంద్రాపురం ఎస్ ఐ ప్రియదర్శి, హైకోర్టు న్యాయవాది మాణిక్ యాదవ్ పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

గడిచిన పదేళ్లలో అభివృద్ధి శూన్యం

నూతన గ్రామపంచాయతీ ప్రారంభం

మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

ప్రజాపక్షం/నిజాంపేట : గత ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లో నిరుపుదలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. నిజాంపేట మండల పరిధిలోని శుక్రవారం చౌకత్ పల్లి లో నూతన గ్రామపంచాయతీ భవనం, వడ్డెర కాలనీలో పాఠశాల ప్రహారీ గోడ ప్రారంభం కల్వకుంట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం, నిజాంపేట మండల రైతు వేదికలో స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల అప్పటి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసి ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందని, ప్రజలు ఆ విషయాన్ని మర్చిపోవద్దు అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సన్నబియ్యం ఉచిత బస్సు ప్రీక రెంటు సీఎం బ్రేక్‌ఫాస్ట్ వంటి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు పేద ప్రజల పిల్లలకు అందుతున్నాయని సూచించారు.ఈ కార్యక్రమంలో సునీత బాబు, భాను ప్రకాష్ రెడ్డి, బోయిన మల్లేశం, రామచంద్రనాయక్, బాబు నాయక్, నరేందర్, సూర రాములు, వెంకట్ గౌడ్, సుధాకర్, శ్యామల మహేష్, చింతల స్వామి, నాగరాజు, మధుసూదన్ రెడ్డి ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక ఎస్‌టి కమిషన్ ఏర్పాటు

ప్రజాపక్షం/పటాన్‌చెరు:తెలంగాణలో ప్రత్యేక ఎస్‌టి కమిషన్ ఏర్పాటు దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని పటాన్‌చెరు నియోజకవర్గ ఎస్టీ సెల్ నాయకులు మెగావత్ సురీష్, నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఇప్పట వరకు ఉమ్మడి ఎస్సి ఎస్‌టి కమిషన్ కొనసాగుతున్న నేఫథ్యంలో గిరిజనుల సంక్షేమం అభివృద్ధి హక్కుల పరిరక్షణకు మరింత ప్రాధాన్యత కల్పించేలా ప్రత్యేక కమిషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సామాజిక న్యాయానికి అణగారిన వర్గాలు అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని సురేష్ నాయక్ అన్నారు.

పేటలో మల్టీ స్పెషాలటీ హస్పటల్ ప్రారంభం

ప్రజాపక్షం/ సంగారెడ్డి :సదాశివ పేటలో మల్టీ స్పెషాలటీ హస్పటల్ ను మాజీ టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతులు మీదు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్పటల్‌లో అందరికి అందుబాటులో ఉండే నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో నూతనంగా ప్రైవేట్ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం సంతోషకరమని ,డాక్టర్లను పట్లోళ్ల రాజకుమార్, పట్లోళ్ల శిరిష వారి వైద్య బృందాన్ని అభినందించారు.ఆధునిక వైద్య సదుపాయాలతో నాణ్యమైన వైద్యం అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆసుపత్రిని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ అంజమ్మ, సత్యనారాయణ, వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు కౌన్సిలర్ అరుణ్, కుమార్, సర్పంచులు నాయికోటి లావణ్య, మదు, సాబుద్దీన్, కాంగ్రెస్ పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులను జాతీయ ఎస్సి కమిషన్ సీరియస్

మెదక్ జిల్లా కలెక్టర్‌కు నోటీసులు

ప్రజాపక్షం/మనోహరాబాద్:మెదక్ జిల్లాలో బతుకమ్మ,దసరా పండుగల సందర్భంగా పలు గ్రామాల్లో దళితులపై జరిగిన దాడుల ఘటనలను జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ (ఎన్‌సిఎస్‌సి) తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని మెదక్ జిల్లా కలెక్టర్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్, తూప్రాన్ డివిజన్ అధ్యక్షుడు పంచమి చంద్రం వెల్లడించారు. జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలపై ఇటీవల జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఫిర్యాదుపై స్పందించిన కమిషన్ శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు నోటీసులు పంపిందని పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం కొనాయపల్లిలో దళితులపై గ్రామ సర్పంచ్ మన్నె కళ్యాణ్ దాడికి పాల్పడిన ఘటనలో పోలీసులు నామమాత్రపు కేసులు నమోదు చేశారని కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనతో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో దళితులపై జరిగిన దాడులపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నివేదిక అందించాలని కమిషన్ కలెక్టర్‌ను ఆదేశించిందన్నారు. మనోహరాబాద్ మండలం కూచారంలో దళిత సర్పంచ్ పై, తూప్రాన్ మండలం కిష్టాపూర్, వెంకటాయపల్లి, శివంపేట మండలం నవాబుపేట, హవేలీ ఘనపూర్ మండల కేంద్రం, వెల్దుర్తి మండలం ఎద్దులపల్లి గ్రామాల్లో బతుకమ్మ, దసరా వేడుకల సమయంలో ఆధిపత్య వర్గాలకు చెందిన వ్యక్తులు దళితులపై దాడులకు పాల్పడినట్లు వారు ఆరోపించారు.

మల్లన్నసాగర్ నిర్వాసితుల త్యాగాలకు న్యాయం చేయాలి

డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్కుకు నిర్వాసితుల వినతిపత్రం అందజేత



ప్రజాపక్షం/గజ్వేల్:మల్లన్నసాగర్ నిర్మాణం కోసం భూములు, నివాస గృహాలు, పూర్వీకుల ఆస్తులతో పాటు పుట్టి పెరిగిన గ్రామాలను వదులుకున్న నిర్వాసిత కుటుంబాలకు పరిహారం, పునరావాసం, ఉపాధి కల్పనలో పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరుతూ వేములఘాట్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వార్డు కౌన్సిలర్ శేరుపల్లి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వాసితులు శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 ఏళ్ల పైబడిన ఒంటరి మహిళలు, పురుషులకు ప్యాకేజీలు, పెండింగ్ పరిహారాలు, కాలనీల్లో లేఅవుట్లు, ఇళ్ల నిర్మాణ అనుమతులు, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం నిర్వాసితులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తించి వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పునరావాసం కల్పించడంతోపాటు నిర్వాసితులు ఆర్థికంగా నిలదొక్కుకుని గౌరవప్రదంగా జీవించేలా అవసరమైన ప్రయోజనాలన్నీ అందించాలని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం వేములఘాట్, పల్లెపహాడ్, ఏటిగడ్డ కిష్టాపూర్, ఎర్రవల్లి, సింగారం తదితర ముంపు గ్రామాల ప్రజలు తమ వ్యవసాయ భూములు, నివాస గృహాలు, పూర్వీకుల నుంచి సంక్రమించిన ఆస్తులు వదులుకున్నట్లు తెలిపారు. ఒకప్పుడు సొంత భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవించిన తాము నేడు పాత జీవనాధారాలు కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు, తాగునీటి ప్రయోజనాలు చేకూర్చే ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన తమకు తగిన న్యాయం జరగాలని కోరారు. భూసేకరణ, పునరావాస ప్రక్రియలో అర్హత ఉన్నప్పటికీ వివిధ కారణాలతో పరిహారాలు, ప్యాకేజీలు అందని కుటుంబాలు ఇంకా ఉన్నాయని గుర్తు చేశారు. పత్రాల లోపాలు, సాంకేతిక కారణాలతో అర్హులు ప్రభుత్వ ప్రయోజనాలకు దూరం కాకుండా చూడాలని, కాలనీల్లో ప్లాట్ల లేఔట్ల ఆమోదం, ఇళ్ల నిర్మాణ అనుమతులు, రిజిస్ట్రేషన్ల విషయంలో సమస్యలున్నాయని, ఎల్ఆర్ఎస్ ఫీజు మినహాయింపుపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ కాలనీల లేఔట్లకు పూర్తిస్థాయి ఆమోదం, నిర్మాణ అనుమతుల విషయంలో ఇబ్బందులు తొలగలేదని పేర్కొన్నారు. వ్యవసాయం, కూలీ పనులపై ఆధారపడి జీవించిన అనేక కుటుంబాలు భూములు కోల్పోవడంతో ఉపాధి అవకాశాలు దూరమయ్యాయని, పంచాయతీల స్థానంలో మున్సిపల్ పరిధిలోకి రావడంతో ఉపాధి హామీ పనులు పొందే అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. దీంతో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నుండి సానుకూల స్పందన వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజనీతి శాస్త్రంలో రెండు రోజుల జాతీయ సదస్సు

ప్రజాపక్షం/ పటాన్‌చెరు: పటాన్ చెరు డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండురోజుల జాతీయ సదస్సును వాతావరణ అంశాలు విదానం శాస్త్రం ,మావవాళి భవిష్యత్తు అను అంశంపై రాజనీతి శాస్త్రం విభాగం ఆద్వర్యంలో ఐసిఎస్ ఎస్ ఆర్ ,రూసా నిధులతో నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎం ప్రవీణ తెలిపారు. రెండు రోజు జాతీయ సదస్సులో బాగంగా మూడు టెక్నికల్ సెషన్స్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో అద్యాపకులలో వాతావరణ అంశాలు వాటి తీవ్ర ప్రభావం శీతోష్ణతి పరస్థితులనుఎదుర్కొని హరిత భారత దేశ నిర్మించడంలో మనం చేయాల్సిన కృషి గుర్తించి పక్తులు క్లూప్తంగా వివరించారు. న్యూఢీల్లి జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ నుండి ప్రోఫెసర్ వి. శీరిషా, ఉస్మానియా విద్యాలయం నుండి డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు ప్రోపెసర్ కృష్ణ కుమార్, కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీ నుండి ప్రొపెసర్ అనుగంటి సురేష్ ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో డాక్టర్ మల్లి ఖార్జున్ ఐఐటి హైదరాబాద్ నుండి ప్రొపెసర్ సుబ్రహ్మణ్యం తదితరులు రెండో రోజు జాతీయ సదస్సులో పర్యావరణహిత కార్యకలపాలపై తీసుకోవాల్సి న చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూనమ్ కుమారి కన్వీనర్, ప్రోఫెసర్ వెంకటేశం, ఆకుల డాక్టర్ జి మల్లిక షరీష్ మియా డాక్టర్ విమల డాక్టర్, మంజుశ్రీ, కరుణ కుమారి ,డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ బి. బి.రమణి శివదీప్త విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ నినో పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/ సంగారెడ్డి: ఎల్ నినో పరిస్థితులు రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అదికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూగర్భ జలాల నీటి వనరుల నిర్వహణ పర్యవేక్షణ తాగునీటి సరఫరా పై జిల్లా స్థాయి కమిటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్పడి అవకాశాలు ఉన్నందున రాబోయే వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న భూగర్భ ఉపరితల నీటి వనరులను పొదుపుగా సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ నెల నుంచి 15 నుంచి డిసెంబర్ 31 వరకు జిల్లా వ్యాప్తంగా తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఇందులో బాగంగా గ్రామాల్లోని తాగునీటి సరపరా వ్యవస్థలు పైపు లైన్లు నీటి వనరులు , పంపులు ,మోటార్ల పనితీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి లీకేజీలు, మరమ్మతులు, అవసరమైన ప్రాంతాలు సరఫరా లో ఉన్న లోపాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ ఈఓ జానకిరెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈ జై భీం , భూగర్భ జలాల అభివృద్ధి శాఖ డిడి మోహన్ ఆర్ డిబ్యూ, ఎస్ ఎస్ఈ పాషా, విద్యుత్ శాఖ అదికారులు మిషన్ భగీరథ, గైడ్ ఈఈ విజయలక్ష్మి, సంబందిత శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.